RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 01 పేజీలు: 12 బుధవారం11 జూన్ 2025

## రోజాపై షర్మిల ఆగ్రహం



మన సాక్షి గొంతుక డెస్క్ వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజాపై ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. షర్మిల చంద్రబాబుకు సపోర్ట్ చేస్తున్నారు అంటూ రోజా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.రోజా, వైసీపీ పార్టీతనకు అక్రమ సంబంధాలు అంటగట్టారని.. తన తోబుట్టినవాళ్లే తనపై విష ప్రచారం చేయించారని మండిపడ్డారు.తాను రాజన్న బిడ్డనే కాదని, విజయమ్మకు అక్రమ సంతానం అంటూ వ్యాఖ్యానించినప్పుడు చాలా బాధ పడ్డానని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. తన అన్న కష్టాల్లో ఉంటే తన కుటుంబాన్ని వదిలి రాష్ట్రం అంతా తిరిగి 3200 కిమీలు పాదయాత్ర చేశానని, తాను బంధాలకు ఇచ్చే విలువకు అది నిదర్శనం అన్నారు.


# సుపరిపాలన.. స్వర్ణాంధ్రప్రదేశ్



మన సాక్షి గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయి.. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది..,దీనిపై కీలక ఉత్తర్వులు జారీ చేసింది ఏపీ సర్కార్.. రాష్ట్ర స్థాయి వేడుకగా కూటమి ఏడాది పాలన నిర్వహించాలని నిర్ణయించారు.. జూన్ 12వ తేదీన అంటే ఎల్లుండి సాయంత్రం ఈ వేడుకలు నిర్వహించనున్నారు.. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఆల్ ఇండియా ఆఫీసర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని నిర్వహించాలని స్పష్టం చేసింది.. దీనికి సంబంధించిన తగిన ఏర్పాట్లు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది కూటమి సర్కార్.. 'సుపరిపాలన.. స్వర్ణాంధ్రప్రదేశ్' పేరుతో రాష్ట్ర స్థాయి కార్యక్రమం నిర్వహించనున్నారు.. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు.. ఐఏఎస్ అధికారులు, ఐపీఎస్ అధికారులు పాల్గొంటారని ఉత్తర్వుల్లో పేర్కొంది ఏపీ సర్కార్..

## విద్యుత్ ఉద్యోగులకు కోటి ప్రమాద బీమా పథకం

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్ర, దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్న 50,868 మంది విద్యుత్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా పథకం కోసం బ్యాంకర్లతో ఒప్పందం చేసుకోవడం రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచే కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.విద్యుత్ శాఖలో పనిచేసే ఉద్యోగులు రాత్రి, పగలు అని తేడా లేకుండా శ్రమిస్తారు, ప్రకృతి వైపరీత్యాలకు ప్రాణాలు అడ్డంపెట్టి విధుల్లో నిమగ్నమవుతారు అందుకే వారి కుటుంబాల యోగక్షేమాల కోసం ఈ ప్రమాద బీమా పథకాన్ని తీసుకువచ్చాం అన్నారు. విద్యుత్ శాఖరాష్ట్ర జిడిపి పెరుగుదలకు ఇందనంగా ఉపయోగపడే ప్రధాన శాఖ అని తెలిపారు. లైన్ మెన్ మొదలు సీఎండీ స్థాయి వరకు పనిచేసే ఉద్యోగులందరికీ కుటుంబాలు ఉంటాయి హెూదాలు వేరైనా కుటుంబం విషయానికి వచ్చేసరికి ఒకే రకమైన బంధం అనుబంధం, బాధ్యత ఉంటుందని తెలిపారు.ఇంటి పెద్ద కు ఊహించని ప్రమాదం ఏదైనా ఎదురైతే ఆ కుటుంబం తలకిందులవుతుంది గందరగోళ పరిస్థితులు ఏర్పడతాయి, ఆ పరిస్థితులు ఏర్పడ వద్దని మనసా, వాచా కోరుకుంటున్నా అనుకోకుండా అలా జరిగితే ఆ కుటుంబాలు తలకిందులయ్యే పరిస్థితులు రాకుండా ఉండడానికే ఈ ప్రమాద బీమా పథకానికి శ్రీకారం చుట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు




## సాక్షిపై దాడులు అప్రజాస్వామికం



## అఖిల పక్ష ఎంపీల ప్రతినిధి బృందంతో మోదీ

మన సాక్షి గొంతుక డెస్క్ పాకిస్థాన్ ప్రమేయమున్న ఉగ్రవాదంపై భారత్ వైఖరిని వివరించేందుకు ఆపరేషన్ సిందూర్ అనంతరం ప్రపంచ రాజధానుల్లో పర్యటించి వచ్చిన అఖిలపక్ష ప్రతినిధుల బృందాల సభ్యులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమావేశమయ్యారు.50 మందికి పైగా ప్రతినిధులతో ఏడు బృందాలు ప్రపంచదేశాల్లో పాక్ వైఖరిని ఎండగడుతూ, ఉగ్రవాదంపై పోరులో భారత వాణిని బలంగా వినిపించడంపై కేంద్ర ఇప్పటికే అభినందనలు తెలియజేసింది. 33 దేశాల రాజధానులు, యూరోపియన్ యూనియన్‌లో పర్యటించిన ప్రతినిధుల బృందాల్లో మాజీ పార్లమెంటేరియన్లు, మాజీ దౌత్యవేత్తలు కూడా ఉన్నారు.

## తెలంగాణలో 3 రోజులు భారీ వర్షాలు



మన సాక్షి గొంతుక డెస్క్ ద్రోణుల ప్రభావంతో తెలంగాణలో మూడ్రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది బుధవారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వికారాబాద్, మహబూబ్ నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

## గూగుల్ మ్యాప్స్ చూస్తూ డ్రైవింగ్



RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ


గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 10(మన సాక్షి గుంతక)మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్.గద్వాల నియోజకవర్గంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ..మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్. కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి అందజేశారు.మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గద్వాల పట్టణానికి చెందిన జమ్మిచేడు సుంకన్న 32,000/- శేరల్లీవీధి తాహేర బేగం 11,000/- మల్దకల్ మండలం విఠలపురం సబిత 20,000/- కుర్తిర్వాల్ చెరువు తిమ్ములమ్మ 21,500 గద్వాల మండలం చెనుగోనిపల్లి బజారన్న 60,000/- బీరెల్లి సవారమ్మ 33,000/- ధరూర్ మండల గుడ్డెందొడ్డి శివన్న 60,000,/- మహేశ్వరమ్మ 11,500/- ఓబులోనిపల్లి పరుశరాముడు 22,500/- గట్టు మండలం హిందువాసి శంకరమ్మ 37,000/- బింగిదొడ్డి తాండ దయాకర్ నాయక్ 66,000/- మిట్టదొడ్డి సంకటి తిమ్మక్క 14,000/- మొత్తం 13 మంది లబ్దిదారులకు 3,88,500/- మూడు లక్షల ఎనభై ఎనిమిది వేల ఐదు వందల రూపాయల చెక్కులను కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరితమ్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సిఎం పెద్దపీట వేస్తున్నారని, రాష్ట్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారు భయపడవద్దని ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు..గతంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ విషయంలో చాలా అలసత్వం ఉండేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో ఆలస్యం కాకుండా చర్యలు తీసుకున్నారన్నారు. ఎవరైనా బాధితులు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవచ్చునని ఈ సందర్భంగా సరితమ్మ సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, డి.ఆర్.శ్రీధర్,వెంకటస్వామి గౌడ్ మహ్మద్ ఇసాక్,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,పటేల్ శ్రీనివాసులు గౌస్ కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, పాతపాలెం ఆనంద్ గౌడ్,బాలకృష్ణ నాయుడు,గుడ్డెందొడ్డి నర్సింహులు, ఓబులోనిపల్లి పరుశరాముడు,రవి,రాజారెడ్డి, రాము నాయక్,ఇందువాసి రమేష్,పల్లెన్న,కుర్మన్న తదితరులు ఉన్నారు.



# ఉపకరణాల డేటు
## కనీసం నెల రోజులు పెంచాలి

ఎన్ పి ఆర్డీ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్స ఆంజనేయులు ఖిల్లా ఘనపూర్ మండల్

మన సాక్షి గొంతు క ప్రతి నిధి రామకృష్ణ శ్రీనివాస్



10-6-2025

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వికలాంగులకు తొలిసారిగా ఉపకారణాలని పంపిణీ చేయడానికి జీవో జార్ చేసిన విషయం మన వికలాంగుల సమాజానికి తెలుసు కానీ జూన్ 7 నుండి 18 తేదీ వరకు ఇవ్వడం వల్ల అప్లికేషన్ చేసుకోవడంలో హరత కలిగిన వికలాంగులు చాలా ఇబ్బందులు పడతా ఉన్నారు, ఎందుకంటే దీనికి ముఖ్యంగా ఏ పరికరానికి అప్లై చేసినా కంపల్సరిగా ఇన్కమ్ సర్టిఫికెట్ కావాలి, కొందరికి ఇన్కమ్ సర్టిఫికెట్ వ్యాలిడిటీ లేదు ఒక బాధ్యత గల దివ్యంగా సమాజా పౌరుడిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇంకో నెల డేటు ఎక్స్టేంజ్ చేయవలసిందిగా కోరుతున్నాను తెలంగాణలో ఉన్న జిల్లాలో వికలాంగులకు కనీసం అప్లై చేసుకోవడానికి మినిమం ఒక నెల రోజులు టైం ఎక్స్టేంజ్ చేయాలని ఎన్ పి ఆర్ డి ఇండియా ఆంజనేయులు గారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జూన్ 18 తేది వరకు హరత కలిగిన వికలాంగులకు ఇన్కమ్ సర్టిఫికేట్ రాకపోతే తెలంగాణలో ఉన్న 33 జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ముందు ధర్నాలు నిరాహార దీక్షలు చేస్తామని తెలియజేస్తున్నాం



# అందరు దైవ భక్తి కలిగి ఉండాలి

మన సాక్షి గొంతుక ఖిల్లా ఘనపూర్ మండల్ ప్రతి నిధి రామకృష్ణ శ్రీనివాస్

10-6-2025వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండల్ బజారు ఆంజనేయ స్వామి ఆలయం లొ 38 వ వారం హనుమాన్ చాలీసా పారాయణం జరిగింది ఈ కార్యక్రమం లొ గ్రామ పెద్దలు యువత అందరు కలిసి విజవంతం గా పూర్తి చేసుకున్నారు



# విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేసిన

శ్రీరంగాపూర్ :తల్లి దండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల లొ చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని డీపీఎం ప్రభాకర్ పిలుపునిచ్చారు. బడి బాట కార్యక్రమం లొ భాగంగా తాటిపాముల యుపి ఎస్ పాఠశాల ను సందర్శించి ఉపాధ్యాయులతొ మాట్లాడారు. ఈ సందర్బంగా విద్యార్థుల కు యూనిపామ్స్ అందజేశారు. పాఠశాల పునః ప్రారంభం నాటికీ విద్యార్థులందరికి యూనిపామ్స్ అందజేస్తామని అన్నారు కార్యక్రమం లొ హెచ్ ఎం రామచంద్రయ్య, ఉపాధ్యాయ బృదం, డీపీ ఎం ప్రభాకర్ ఏపీ ఎం శ్రీనివాసులు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్ సీసీ ఎస్ రాములు, భాను చందర్, సెక్రటరీ సుక్య నాయక్ , రవి కుమార్ వి ఓ ఏ రజిత, అంగన్వాడీ టీచర్స్ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# బీ అర్ యస్ మాజీ కో ఆప్షన్ మెంబర్ కరీం కుమారుని ఆశీర్వదించిన మాజీ మంత్రి

ఖిల్లా ఘనపూర్ మండల్ మన సాక్షి గొంతు క మండల్ ప్రతి నిధి రామకృష్ణ శ్రీనివాస్ 10-6-2



ఖిల్లా ఘనపూర్ మండలం, సొలిపుర్ గ్రామానికి చెందిన బీ అర్ యస్ మాజీ కో ఆప్షన్ మెంబర్ కరిం వాళ్ళ కుమారుడు బారసాల (%ఎెతీఖుంత్రీవ ఎవతీవఎశీఅఎ%) వేడుక నిన్న జరిగింది. నేడు వారి నివాసానికి వెళ్లి ఆహీల్ ని ఆశీర్వదించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి వెంట నాయకులు బాలిశ్వర్ రెడ్డి, బీ అర్ యస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## నూతనంగా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మక్తల్ డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి ని హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన గద్వాల కాంగ్రెస్ నేతలు

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 10 (మన సాక్షి గొంతిక)మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మక్తల్ డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి గారిని హైదరాబాద్ లో వారి స్వగృహంలో సోమవారం రోజు రాత్రి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.



మంత్రిగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి కి పూల మొక్క అందించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో %ణుణజ% నరసింహ,%ుచీ=% జగదీష్, చేపల చిన్న, జడవాయి నర్సింలు, తదితరులు ఉన్నారు.

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగ దేశాల మేరకు

గద్వాల జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 10 (మన సాక్షి గొంతిక) మాదిగ జాతి కుల పెద్దలతో మాట్లాడుతూ... మన అధినేత పంపించాడు పెద్దాయన మన గ్రామాలలోకి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నూతన కమిటీలు ఎన్నిక చేయబడాలి కనుక మన యువతరం మొత్తం ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘ కమిటీలో భాగస్వాములు చేయాల్సిన బాధ్యత మీపై కూడా ఉంది అని సంభాషిస్తున్న సందర్భంగా సరే బిడ్డా మన నాయకుడు పంపించాడు కనుక ఈరోజు సాయంత్రం మన మాదిగ వాడలో ఉన్న యువకులను విద్యార్థులను అందర్నీ కులం కట్టడితో పిలుస్తాము సాయంత్రం 07:00 గంటలకు గ్రామ కమిటీకి ప్రక్రియను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు ఈ నూతన కమిటీల ప్రక్రియ వేగవంత కార్యక్రమములో నాతో పాటు పాల్గొన్న %వీ=ూూ% జోగులాంబ గద్వాల జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ %వీ=ూూ% మండల ఇంచార్జి రాజోలి భాస్కర్ మాదిగ %మీూఖీ% జోగులాంబ గద్వాల జిల్లా కో ఇన్చార్జి లు మీసాల గణేష్ మాదిగ %మీూఖీ% మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు కమలాకర్ మాదిగ రమణ మాదిగ ఈ గ్రామాల కమిటీ ఎన్నికకు ముందస్తు సమన్వయం చేస్తున్న ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకులు దండోరా భాస్కర్ అన్న మాదిగ ఆధ్వర్యంలో బుర్రి సతీష్ మాదిగ ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జోగులాంబ గద్వాల జిల్లా ఇన్చార్జ్



## టిపిసిసి జనరల్ సెక్రెటరీ వెంకట గోవిందరావు నీ ఘనంగా సన్మానించిన.. ఆవుల శ్రీకాంత్ యాదవ్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్మన సాక్షి గొంతుక జూన్ 10 హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ కే సి వేణుగోపాల్ ఎంపి ఉత్తర్వుల మేరకు టిపిసిసి తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా నియమితులైన వెంకట గోవిందరావుని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కార్వాన్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆవుల శ్రీకాంత్ యాదవ్ పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం టీపీసీసీ జనరల్ సెక్రటరీగా నియమితులైనా వెంకట గోవిందరావు మాట్లాడుతూ పార్టీ గౌరవించి నా మీద నమ్మకంతో ఈ పదవి అప్పజెప్పినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి కే సి వేణుగోపాల్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కార్వాన్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆవుల శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ పేదల పెన్నిధి పేదల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడుతూ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రియతమ నాయకుడు వెంకట గోవిందరావుకి ఈ పదవి రావడం చాలా సంతోషకరమని ఇక మునుముందు చాలా ఉన్నత పదవులు అలరించి పేదలకు సేవ చేయాలని కోరుకుంటున్నాట్లు శ్రీకాంత్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏం విజయ్ కుమార్ గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కార్వాన్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఆవుల శ్రీకాంత్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణలో విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు పెంచడం సిగ్గుచేటు..

కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్

మన సాక్షి గొంతుక జూన్ 10 హైదరాబాద్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన అభయస్తం మేనిఫెస్టో బొగస్ అనిప్రస్తుతం 1150 ఉన్న స్టూడెంట్స్ పాస్ ఆర్డినరీ బస్సు రేట్లు 1400కు పెంచడం 1300 ఉన్న మెట్రో ఎక్స్ప్రెస్ పాసులను 1600లకు పెంచడం 1450 ఉన్న మెట్రో డీలక్స్ పాసు 1800 పెంచడం విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు పేద విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారింది అని విజయ్ కుమార్ అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలల్లో ఏ ఒక్కటి విద్యార్థులకు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా భరోసా కార్డు ఐదు లక్షలు ప్రతి విద్యార్థిని విద్యార్థికి ఫ్రీ ఇంటర్నెట్ సౌకర్యం ప్రతి మండలానికి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన పాఠశాల ఏర్పాటు చేస్తామని ఉచిత ట్రాన్స్ ఫోర్ట్ సౌకర్యం కల్పిస్తామని మాట తప్పిన కాంగ్రెస్ అన్నారు.అమ్మాయిలకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీలు ఇంటర్ పాస్ అయిన వారికి 25000 డిగ్రీలు పాస్ 50000 పీజీ పాసైన వారికి 1,00,000 పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తయిన వారికి?1,50,000 వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి మోసం కాంగ్రెస్ పార్టీ ఆయన ఘాటుగా విమర్శించారు.

# బాల కార్మిక... ఇక మారదా ఈ లోకం...

అనాధ బాలకార్మికులం..!
కామాంధులు తిని వదిలేసిన
చిదిమేసిన
ఎంగిలి విస్తరాకులం మేము
మేము అనాధ బాలకార్మికులం..!

బ్రతుకు కోసం మెతుకుకోసం
పోరాటం చేస్తున్న
ఆరవ పంచభూతమైన
ఆకలికి వారసులం మేము
మేము అనాధ బాలకార్మికులం..!

రోజంతా మస్తు పని
చేస్తాం...కడుపును పస్తులు
ఉంచుతాం...
వెట్టిచాకిరి చేస్తున్న భావిభారత
పౌరులం మేము
మేము అనాధ బాలకార్మికులం..!

సమాజంలో తన్నులు తిట్లు
అవార్డులు పొందిన
ఉదయిస్తున్న సూర్యులం మేము
మేము అనాధ బాలకార్మికులం..!

ఇరానీ హొటల్ నుండి ఇటుకల
బట్టీల వరకు అంతట కట్టు
బానిసలమై జీవనోపాధి కోసం
బాల్యాన్ని బలిపశువులుగా చేస్తూ...
మోములో మోదమంటే ఎరగనోల్లం
మేము
మేము అనాధ బాలకార్మికులం..!

మేము అనాధ బాలకార్మికులం..!

బడి ఈడు పిల్లలని బడిలో
చేరుద్దాం!
బంగరు భవితకు బాటలు వేద్దాం!!
ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక
దినోత్సవం జూన్ 12
సందర్భంగా..బాలకార్మిక వ్యవస్థ
నిర్మూలించడానికి మనం
అంతా కలిసి పనిచేయాలని
ముఖ్యంగా ప్రభుత్వాలు,
సామాజిక సంస్థలు కలిసి
పనిచేయాలని
కోరుకుంటూ..వారికి మంచి
రోజులు రావాలని
కోరుకుంటూ..

**మంజుల పత్తిపాటి కవయిత్రి ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్. యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.**




RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం11
జూన్ 2025

# జనం సాక్షి ఎడిటర్ రహమాన్ పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట పత్రికా ఎడిటర్ రహమాన్ పై అక్రమంగా కేసు నమోదు చేయయడం పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేయడమేనని జనగామ జిల్లా బచ్చన్నపేట మండల జర్నలిస్ట్ సంఘాల నాయకులు అన్నారు. మంగళవారం రెహమాన్ అక్రమ అరెస్టును నిరసిస్తూ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలోని రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేపడితే ఒక పత్రిక ఎడిటర్ గా ప్రజా సమస్యలను పత్రికలో కవరేజీ చేస్తే సీనియర్ జర్నలిస్టు రెహమాన్ ను ఏ2 గా చేర్చి అక్రమ కేసులు పెట్టడం అప్రజాస్వామికమని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులపై కేసులు పెట్టడం పత్రికా స్వేచ్ఛను హరించడమేనన్నారు. ఘటనకు ఎలాంటి సంబంధం లేని రహమాన్ పై అక్రమంగా పెట్టిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు మల్యాల బాల్ నరసయ్య. మేకల శ్రీనివాస్ రెడ్డి. జంగిలి బిక్షపతి. వనమైన వెంకటేష్ గౌడ్. తేలు కంటి శ్రీనివాస్. పంబాల మల్లేష్ . సందెల బాల సిద్ధులు.చింతల మధు కృష్ణ. అల్వాల రాజు ఉన్నారు

## పలు శుభకార్యాలకు హాజరైన మాజీ మంత్రి



ఖిల్లా ఘనపూర్ మన సాక్షి గొంతు క ప్రతి నిధి రామకృష్ణ శ్రీనివాస్ గోపాల్ పేట్ మండలం పద్మావతి గార్డెన్స్ లో వడ్డే గోపాల్ కుమారుడు, కిరణ్ కుమార్హానిక ల వివాహా రిసెప్షన్ లో హాజరైన బిలిమాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి వెంట మండల పార్టీ అధ్యక్షులు బాలరాజు,మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, మాజీ కోఆప్షన్ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు,కాశీనాథ్,మన్యం నాయక్,వెంకటస్వామి,బాబు మేస్త్రి, నాను నాయక్ గాజుల శ్రీను, కొంకల శివుడు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండ్ల తోటల సాగుకు దరఖాస్తు చేసుకోవాలి: శంకర్‌పల్లి వెంకయ్య గౌడ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి మండలంలోని అన్ని గ్రామాల రైతులు పండ్ల తోటల సాగుకు దరఖాస్తు చేసుకోవాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆయన కార్యాలయంలో మంగళవారం మాట్లాడుతూ మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకంలో భాగంగా జామ, మామిడి, మునగ, డ్రాగన్ ఫ్రూట్స్ తదితర తోటలు పెంచుకోవడానికి సన్న చిన్న కారు ఎస్సీ, ఎస్టీ రైతులు గ్రామపంచాయతీ, ఉపాధిహామీ కార్యాలయాలలో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అదే విధంగా రైతులు గట్లపై టేకు, మలబార్ వేప, యూకలిప్టస్ చెట్లను పెంచుకోవడం వల్ల, గుంతలు తీయడం వల్ల, రెండు సంవత్సరాల మెయింటెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు.

# ప్రైవేటు బడి వద్దు, ప్రభుత్వ బడి ముద్దు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం షాబాద్ మండల మన్ మర్రి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రైవేటు బడి వద్దు, ప్రభుత్వ బడి ముద్దు అని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ప్రతి ఏటా ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, రెండు జతల ఏకరూప దుస్తులు, ఉదయం రాగి జావా, మధ్యాహ్నం పౌష్టిక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్వచ్ఛంద సంస్థల సహకారంతో చిక్కిల్లు, బిస్కెట్లు తదితర శక్తినిచ్చే తినుబండారాలను అందించడం జరుగుతుందని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన కొనసాగుతుందని, ఈ సంవత్సరం నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహకారంతో డిజిటల్ విద్యా బోధన తరగతులను నడపడం జరుగుతుందని, ఎలాంటి రుసుములు చెల్లించకుండా పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని, మంచి స్వేచ్ఛయుత వాతావరణంలో నైతిక విలువలతో కూడిన నాణ్యమైన, గుణాత్మక విద్యను అందించడానికి మంచి అనుభవంగల, నిష్ణితులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తూన్నారని తెలిపి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా మోటివేషన్ చేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల మాజీ చైర్మన్ వెంకటేష్, రమేష్, జంగయ్య, శామలమ్మ పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 10 హైదరాబాద్ గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 4వేల కోట్లను తక్షణమే విడుదల చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మంగళవారంనాడు ఆయన హైదరాబాద్ లోని బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు పిల్లుట్ల కనకయ్య చిలకరాజు శ్రీను తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లలో మౌళిక సదుపాయాలు మెరుగుపరచాలని, స్వాతంత్రం వచ్చి 78ఏళ్లు దాటినప్పటికీ తెలంగాణ ఏర్పడి 10ఏండ్లు దాటినప్పటికీ ఇప్పటికీ అనేక హాస్టళ్లు అద్దె భవనాల్లో ఉండడం సిగ్గుచేటు విషయమని, ఇప్పటికే అనేక బాలిక హాస్టల్లో తగు విధంగా మరుగుదొడ్ల సౌకర్యం లేదని, అనేక ప్రభుత్వ బాలికల పాఠశాలలో 500 మంది విద్యార్థినులకు కేవలం ఒకే ఒక మరుగుదొడ్డి ఉన్న బాధాకరమైన పాఠశాలలు తెలంగాణలో కోకొల్లు గా ఉన్నాయని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గత తెలంగాణ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి రాష్ట్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టల్స్ కు సున్నాలు కూడా వేయలేదని కనీసం ఈ ప్రభుత్వం అయినా సాంఘిక సంక్షేమ హాస్టళ్ల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు.మహాత్మ జ్యోతిరావు పూలే విదేశీ విద్య ఓవర్సీస్ మంజూరు సంఖ్య పెంచాలని, అందుకు తగ్గ నిధులను వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన మేరకు ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను తో పాటు పదివేల ర్యాంకు నిబంధనలు ఎత్తివేస్తామని, ఫీజు రియంబర్స్ మెంట్ నిధులు స్కాలర్షిప్పు గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి మూడు నెలలకు ఒకసారి చెల్లిస్తామని పెరిగిన ధరల ప్రకారం ప్రతి ఏటా స్కాలర్షిప్పు మెస్ ఛార్జీలు పెంచుతామని ప్రైవేటు యూనివర్సిటీలలో సామాజిక రిజర్వేషన్లు అమలు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆయన కోరారు.

## ప్రతి గురుకులానికో క్రాఫ్ట్ టీచర్ ని నియమించాలి

రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు అజ్మీరా సుశీల బాయి డిమాండ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 10 హైదరాబాద్ ప్రతి సంవత్సరం వందల సంఖ్యలో శిక్షణ తీసుకుంటున్న నిరుద్యోగులు ఉపాదిలేక సతమతం అవుతున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే వారిని భర్తీ చేసే చర్యలు చేపట్టాలని హన్మకొండలోని లష్కర్ బజార్ లోని టైలర్ ట్రెనింగ్ సెంటర్ ని లంబాడ హక్కుల పోరాట సమితి మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు అజ్మీరా సుశీల బాయి సందర్శించారు అనంతరం సుశీల బాయి మాట్లాడుతూ ప్రతి ఏటా వేల సంఖ్యలో నిరుద్యోగులు డ్రాయింగ్ లో శిక్షణ తీసుకుంటున్నారని,ప్రతి గురుకులంలో ఒక క్రాఫ్ట్ టీచర్ ఉండాలనే నిబంధనలు ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని భర్తీ చేయడం లేదని,వాటిని వెంటనే భర్తీ చేసి ట్రెనింగ్ తీసుకున్న నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని పేర్కొన్నారు భర్తీ చేయక పోవడం వల్ల విద్యార్థులు సైతం ఎంతో నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్త పరిచారు కుట్టు మెషిన్ లలో చిత్రలేఖనం లో నైపుణ్యాలను నేర్పించుటకు అనేక సెంటర్ లు ఏర్పాటు చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేర్చుకున్న వారికి ఉపాధి కల్పించక పోవడంతో ప్రయోజనం లేదని అన్నారు,ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆ కాళీలు భర్తీ చేయాలని సుశీల బాయి డిమాండ్ చేసారు,ఈ కార్యక్రమంలో ఎన్ సుగుణ,బి.ఉషారాణి,బి.స్వాతి,యం.అరుణ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర కమిటీలో చోటు





మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట, తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనైటెడ్ ఆసోసియేషన్లో జనగామ జిల్లా బచ్చన్నపేట మండలానికి పెద్ద పీట వేశారు. సంఘం కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటున్న మండలానికి చెందిన ముగ్గురికి కార్యవర్గంలో చోటు కల్పించారు. ఈ మేరకు ఇటీవల హైద్రాబాద్లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో బచ్చన్నపేట మండలం అలీంపూర్ గ్రామానికి చెందిన కారోబార్ మురళిని రాష్ట్ర సలహాదారులుగా, అదే విధంగా నారాయణపూర్ కారోబార్ కాళ్ల ప్రభాకర్ను రాష్ట్ర కో కన్వినర్గా, మన్సాన్పల్లి కారోబార్ కొమురెల్లి శ్రీనివాస్ ను రాష్ట్ర ఆర్గనైజర్ నియమిస్తూ ఆసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ నియామక పత్రాలు అందించారు. ఈసందర్భంగా బచ్చన్నపేటలో మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ తమపై ఉన్న నమ్మకంతో రాష్ట్ర బాధ్యతలు అప్పగించినందుకు ముందుగా కమిటీ అధ్యక్షులు, కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. అదే స్పూర్తితో పంచాయతీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. అందులో బాగంగానే త్వరలో అన్ని సంఘాలు కలిపి జేఏసీ ఏర్పాటు చేసే యోచలో ఉన్నామని అన్నారు. అందరూ కలిసి ప్రభుత్వంపై వత్తిడి తెచ్చే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామ పంచాయతీ ఉద్యోగులు వారి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి బాబుగౌడ్, కారోబార్లు నాగయ్య, శ్రీనివాస్, లలిత, శ్యామల, సురేశ్, రాజు, రాజిరెడ్డి, చంద్రశేఖర్లు ఉన్నారు.

## ఘనంగా జెడ్పిహెచ్ఎస్ పూడూర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

-2001-2002 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాల్గొనడం విశేషం




మన సాక్షి గొంతుక/మల్యాల పుడూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాల 2001-2002 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం స్థానికంగా ఎంతో ఆహ్లాదంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గత జ్ఞాపకాలను పునస్మరించుకున్నారు. పాఠశాలలో గడిపిన రోజులను గుర్తుచేసుకుంటూ ముచ్చట్లాడారు.ప్రత్యేక ఆకర్షణగా అప్పటి గురువులు కాంతయ్య సార్, అశోక్ రావు సార్, బ్రహ్మానందం సార్, ఐలయ్య సార్, వీరయ్య సార్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వారిని శాలువాలతో సత్కరించి, జీవితంలో వారు చూపిన మార్గదర్శకతను అభినందించారు.అంతేకాక, సమ్మేళన సమయంలో వివిధ రంగాల్లో రాణిస్తున్న పూర్వ విద్యార్థులు పరస్పరంగా పరిచయాలు పునరుద్ధరించుకొని, భవిష్యత్తులో సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని సంకల్పించారు.

# దరఖాస్తు స్వీకరణ

మన సాక్షి గొంతుకప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయుటకు పాఠశాలలో నేరుగా విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించ బడును. ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రవేశం కోరుకునే విద్యార్థులు పాఠశాలలో దరఖాస్తు చేసుకొనగలరు.రిజర్వేషన్ల ప్రకారం సీట్లను కేటాయించబడును. దరఖాస్తు కు చివరి తేదీ జూన్ 19. మిగిలిన వివరాలకు ప్రిన్సిపాల్ భారతీదేవి తెలిపారు.

## ఆన్ లైన్ రమ్మీ గేమ్ లకు బానిసై అప్పుల బాధతో ఉరేసుకుని వ్యక్తి మృతి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి అప్పుల బాధతో వ్యక్తి మృతి చెందిన ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం కూకట్ పల్లి కి చెందిన బండి రామ మైసూరారెడ్డి (43) వ్యాపారం చేస్తూ ఉండేవాడు. ఆన్ లైన్ రమ్మీ గేమ్ లకు బానిసై, అప్పుల పాలయ్యి జీవితం మీద విరక్తి చెంది శంకర్‌పల్లిలోని విష్ణు లాడ్జిలో ఫ్యానుకు ఉరేసుకుని మంగళవారం మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య మల్లికా రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## గర్శకుర్తి లో ఘనంగా 101వ రోజు శ్రీమహా భారత ప్రవచనాలు



మన సాక్షి గొంతుక న్యూస్/కరీంనగర్:కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో 101వ రోజు పూర్తి చేసుకున్న శ్రీమహా భారత ప్రవచనాలు.గర్శకుర్తి గ్రామంలో ఆదివారం రోజు సాయంకాలం 6-30 గంటలకు ఈ మహా భారత ప్రవచనాలు ప్రారంభించినారు.ప్రవచన చక్రవర్తి పూజ్యశ్రీ చాగంటి కోటేశ్వర రావుబీప్రియ శిష్యులు భూపతి శ్రీనివాస్ గురువు గత 101రోజుల నుండి మహా భారత ప్రవచనాలు బోధిస్తూ,గర్శకుర్తి పరిసర గ్రామాల ప్రజలను భక్తి మార్గంలో నడిపిస్తున్నారు.నాటి నుండి గ్రామం లోని శ్రీశివభక్త మార్కండయ దేవాలయం అవరణలో,పద్మశాలి ఫంక్షన్ హాలులో శ్రీమహా భారత ప్రవచనాలు జరుగుతున్నాయి.ప్రతి రోజు ఈ మహా భారత ప్రవచనాలకు గర్శకుర్తి గ్రామ భక్తులే కాకుండ ఉప్పరమల్యాల,కురిక్యాల,తాడిజెర్రి, విలాసాగర్,గట్టు భూత్కూర్, కాసారం,బోయిన్ పల్లి,సిరిసిల్ల, వేములవాడ,యెల్ల రెడ్డిపేట్ లాంటి అనేక గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు."తింటే గారలే తినాలి వింటే మహా భారతమే వినాలి"అన్న చందంగా ఉంది.అలాగే ఆది వారం" సుక్క" "ముక్క" బందు అనే నినాదం కూడ నడుస్తుంది.మహా భారత ప్రవచనాలు 101 రోజు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామంలోని శ్రీవెంకటేశ్వర దేవాలయం దగ్గర నుండి శ్రీశివభక్త మార్కండయ దేవాలయం వరకు స్త్రీ మాతలు మంగళ హారతులతో పెద్ద ఎత్తున చేరుకున్నారు.ఈ కారిక్రమంలో గర్శకుర్తి గ్రామ ప్రజలే కాదు పరిసర గ్రామాల ప్రజలు పాల్గున్నారు. "ఫంచమ వేదం" మైన మహా భారత ప్రవచనాలు గర్శకుర్తి గ్రామంలో 126 రోజులు చెప్పబడునని భగవత్ భక్తులు తెలిపారు.

## నేషనల్ హైవే(163) పై పక్షం రోజులుగా వెలగని హైమాస్క్ లైట్స్



మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలోని పెంబర్తి గ్రామ జాతీయ రహదారి(నేషనల్ హైవే 163 పై - పెంబర్తి వద్ద)పై గత పక్షం రోజులుగా హైమాస్క్ లైట్స్ వెలగడం లేదు.హైవే లైట్స్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం,అధికారుల నిర్లక్ష్యం,సిబ్బంది నిర్లక్ష్యం వల్ల గ్రామ రహదారికి అంధకారం అలముకుంది.ఒకే ఒక్క యూ టర్న్ ఉండటం వల్ల వాహనాల రాకపోకలు ఒకే యూ టర్న్ నుండి సాగడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గ్రామస్తులు హైవే అధికారులకు పరుమార్లు ఫోన్ ద్వారా సంభాసించినప్పటికి వారి నుండి ఎలాంటి ప్రయోజనం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒక హైవే లైట్స్ మెంట్టెనెన్స్ చేసే అధికారులు ఇంత నిర్లక్ష్యం చేస్తున్న పై స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.హైవే పై లైట్స్ వెలగక పోవడంతో రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని,ఈ విషయంలో స్థానిక కలెక్టర్ చొరవ తీసుకొని లైట్స్ వచ్చేలా,రోడ్డు ప్రమాదాలా భారి నుండి గ్రామస్తులను వాహనదారులను రక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ప్రైవేట్ పాఠశాలలు వద్దు- ప్రభుత్వ బడులే ముద్దు



మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్: మండలంలోని గానుగుపహాడ్,వడ్లకొండ గ్రామంలోని అంగన్వాడి సెంటర్ల ఆధ్వర్యంలో ఐసిడిఎస్ పిలుపుమేరకు అమ్మ- మాట అంగన్వాడి బాట అనే నినాదంతో గ్రామంలో వాడవాడనా ర్యాలీ నిర్వహించి ప్రవేట్ బడులు వద్దు ప్రభుత్వ బడులే ముద్దు అంటూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వడ్లకొండ లో జరిగిన కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత,ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రాములు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ బడులలోనే విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు.తల్లిదండ్రులు వాళ్ళ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలంటే ప్రభుత్వ బల్లోనే చేర్పించాలన్నారు ప్రభుత్వ బడులల్లో చదువుకున్న విద్యార్థులకు ఉన్నతమైన స్థాయిలో గౌరవం దక్కుతుందని భవిష్యత్తులో వాళ్ళు అనుకున్న స్థాయిని చేరుకుంటారన్నారు.ప్రైవేట్ విద్యా వ్యవస్థ అనేది ఒక దోపిడీ కి నిదర్శనం అన్నారు.భట్టి సిస్టం ద్వారా ర్యాంకుల కోసమే చూస్తారని విద్యార్థుల భవిష్యత్తు ఎటుపోయిన సంబంధం లేదన్నారు.కాబట్టి తల్లిదండ్రులు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని దానికి మొదటి మెట్టుగా అంగన్వాడీ నుంచి విద్యను ప్రారంభించాలన్నారు.కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లల్ని అంగన్ బడిలో చేర్పించడం వల్ల పౌష్టికాహారం కూడా లభిస్తుందని తద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో విద్యలో ముందుకు పోయే అవకాశాలు దీటుగా ఉన్నాయన్నారు.ఆరోగ్యం బాగుంటేనే ఎన్ని పనులైనా చేసుకోవచ్చని తల్లిదండ్రులు పిల్లల బాగోగులు ఎప్పటికప్పుడు చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ దడిగ పద్మ,లక్ష్మి,కక్కర్ల శ్రీదేవి,గుగులోతు అరుణ,ప్రభుత్వ ఉపాధ్యాయులు యు.శ్రీధర్, పద్మజ ,ఆయా లక్ష్మి,గ్రామస్తులు కన్నబోయిన యాదమ్మ,అండాలు లక్ష్మి,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## జిపిఎఫ్ పెన్షన్ పునరుద్ధరణ పై అసెంబ్లీలో మాట్లాడాలని ఎమ్మెల్యేకు పల్లా కు వినతి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: ఈపీఎఫ్ టు జిపిఎఫ్ 1999- 2004 మధ్య ఉన్న విద్యుత్ ఉద్యోగుల నియామకమైన వారికి జిపిఎఫ్ పెన్షన్ అవకాశాన్ని పునరుద్ధరించుట గురించి తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ ఉద్యోగులు జనగామ సర్కిల్ 1999 నుంచి 2004 వివిధ హోదాలో విత్ ఉద్యోగాలు నియామకమై విద్యుత్ శాఖలో పనిచేస్తున్నారు.వారిలాగే ఇతర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలలో పైన పేర్కొన్న 1999 నుండి 2004 వరకు పనిచేస్తున్న వారందరికీ పాత పెన్షన్ అవకాశం కొనసాగుతున్నది.కానీ మా విద్యుత్ శాఖ ఉద్యోగులకు మాత్రం సవితి తల్లి ప్రేమ చూపిస్తూ పాత పెన్షన్ విధానాన్ని రద్దుచేసి మాకు కంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నారు.అలా కాకుండా తోటి ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాల వారికి పాత పెన్షన్ విధానం ఎలాగైతే కొనసాగిస్తున్నారో మమ్మల్ని సైతం పాత పెంచిన విధానంలో కొనసాగించాలని జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ని అసెంబ్లీలో మా తరపున మాట్లాడి మాకు న్యాయమైన చట్టప్రకారం రావలసిన హక్కులను పునరుద్ధరించి మాకు పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని జనగామ విద్యుత్ శాఖ ఉద్యోగులు అందరూ కలిసి పుష్పగుచ్ఛమిచ్చి జిపిఎఫ్ సాధన సమితి అడక్ కమిటీ సభ్యులు మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ విషయంలో గౌరవ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మీ న్యాయమైన కోరికను నేను శాసనసభలో ప్రస్తావించి మీకు న్యాయం చేసే విధంగా సహాయ సహకారాలు అందించడానికి ముందు ఉంటానని అలాగే విద్యుత్ శాఖ మంత్రి కి మరియు ఆర్థిక శాఖ మంత్రివర్యులకు దీనిపై కసరత్తు చేయడానికి గౌరవ ట్రాన్స్కో సీఎం డి కి సైతం లిఖితపూర్వకంగా ఉత్తరాలు పంపిస్తా అని హామీ ఇవ్వడంజరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జంపత్ కుమార్,భూక్య బాలు,రాజేష్,నరసయ్య,కనుక చారి,వెంకట్ రెడ్డి,వెంకటయ్య,కనకసేన సురేందర్,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# రాజకీయాలను ప్రతికా రంగానికి ముడి పెడతారా

- సీపీఐ జిల్లా కార్యర్యదర్శి సీహెచ్ రాజారెడ్డి
- చంద్రబాబు తనగోతి తానే తవ్వుకుంటున్నారు
- సీనియర్ జర్నలిస్టు కన్నా పర్శరాములు
- కొమ్మినేని జర్నలిస్టు లోకానికి మార్గదర్శకులు
- టీయూడబ్ల్యుజేఏ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వెంకటస్వామి




మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ జిల్లా:ఏపీ ప్రభుత్వం రాజకీయాలను పత్రికా రంగానికి ముడిపెడుతూ సీనియర్ పా త్రికేయులు కొమ్మినేని శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్ట్ చేయడమే కాకుండా ప్ర జల పక్షాన నిలబడుతున్న సాక్షి మీడియాపై దాడులు చేయించడం సహించరానిదని సీపీఐ జిల్లా కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి ధ్వజమెత్తారు.సాక్షి మీడియా సీనియర్ పాత్రి కేయులు కొమ్మినేని శ్రీనివాస్‌ను ఆంధ్రప్రదేశ్ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జర్నలిస్టు సంఘాల ఆద్వర్యంలో పెద్ద ఎత్తున నిరన తెలిపారు.బీజేపీ,వామపక్ష,ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపారు.నల్ల బ్యాడ్జీలతో జంక్షన్‌లో ర్యాలీ నిర్వహించి ఏపీ ప్రభుత్వాని కి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు.అనంతరం సీహెచ్ రాజారెడ్డి మాట్లాడుతూ సాక్షి టీవీ డిబేట్‌లో పాల్గొనే వ్యక్తులు అనేక అభిప్రాయాలను వ్యక్తం చేస్తారన్నారు.వ్యక్తిగత అభిప్రాయాలను డిబేట్ నిర్వహిస్తున్న సీనియర్ పాత్రికేయు లు శ్రీనివాస్‌పై రుద్దడం సమంజసం కాదన్నారు.డిబేట్‌లో మాట్లాడిన వ్యక్తికి, సాక్షికి ఎటువంటి సంబంధం లేదని టీవీ, పేపర్‌లో ప్రకటించినా చంద్రబాబు ప్రభుత్వం అక్రమ కేసులతో జర్నలిస్టులకు సంకెళ్లు వేయాలని చూస్తుందన్నారు.సాక్షి పత్రికపై కక్ష తీర్చుకునేందుకు బాబు సర్కారు విషపూరిత పాలన సాగిస్తోందన్నారు.జర్నలిస్టులు, కార్మికులు,ప్రజల పక్షాన గొంతెత్తి నిలదీస్తు న్న శ్రీనివాస్‌ను వెంటనే విడుదల చేసి సిఎం బాబు క్షమాపణ చెప్పాలన్నారు.రాయకీయాల్లో ఎవరూ శాశ్వతం కాదనే సంగతి బాబు గుర్తుంచుకోవాలన్నారు.జర్నలిస్టులను వేధిస్తున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనగోతి తానే తవ్వుకుంటున్నారని సీనియర్ జర్నలిస్టు,జేసీ ప్రతినిధి కన్నా పర్శరాములు అన్నారు.ఆయన మాట్లాడుతూ ఏపీలో ప్రభుత్వ తీరు బాగోలేదన్నారు.రాజకీయ ఉద్దండుడిగా చెప్పుకునే బాబు,ప్రజల పక్షాన నిలబడ్డ జర్నలిస్టు లను అక్రమ అరెస్టులు చేయించడం ఏంటన్నారు.ఒక సారి జైలుకు వెళ్లిన అనుభవంతోనైనా బాబు తన పంథాను మార్చుకోక పోవడం విడ్డూరమన్నారు.జర్నలిస్టుతో పెట్టుకున్న నాయకుడు కూడా కాలగర్భంలో కలిసి పోయాడన్నారు.ఈ సత్యాన్ని చంద్రబాబు నాయుడు గ్రహించాలన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాక్షి ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డి,నేడు సీనియర్ పాత్రికేయులు కొమ్మినేని శ్రీనివాస్‌రావును అక్రమంగా అరెస్టులు చేస్తూ పత్రికా రంగంపై గొడ్డలి పెట్టుగా మారిందని టీయూడబ్ల్యుజేఏ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వెంకటస్వామి ధ్వజమెత్తారు.ఆయన మాట్లాడుతూ ప్రముఖులను అరెస్టు చేసే సమయంలో అరెస్ట్ వారెంట్ తప్పని సరని, కేవలం ఎఫ్ఐఆర్‌తో అదుపులోకి తీసుకోవడం ఏంటన్నారు.కొమ్మినేని సాక్షి సంస్థకే కాకుండా,జర్నలిస్టు లోకా నికి మార్గదర్శకులని అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నియోజకవర్గాల పై విశ్లేణ చేసి ఆ బుక్కులను జర్నలిస్టు లోకానికి అందించిన గొప్ప మేధావి అ న్నారు.అలాటి వ్యక్తి ని చూడకుండా అరెస్ట్ చేయడానికి తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు.కొమ్మినేనిని భేషరతుగా విడుదల చేసి, క్షమాపన చెప్పని పక్షంలో మండల స్థాయి నుంచి ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఏపీలో చంద్రబాబు సర్కారుకు రోజులు దగ్గర పడ్డాయని బీజేపీ జిల్లా అధ్య క్షులు సౌద రమేష్ హెచ్చరించారు.జర్నలిస్టులను మద్దతు పలికిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం ఫరిఢ విల్లాలంటే పత్రికల పాత్ర కీలక మన్నారు. పత్రికలపై దాడులు చేస్తున్నారంటే, ప్రజాస్వామ్యం చేసినట్టుగా భావించాలన్నారు.పాలకులు జర్నలిస్టుల ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నార న్నారు.పత్రికల జోలికి వస్తే ఖబర్దార్ అంటూ హె చ్చరించారు.సీనియర్ జర్న లిస్టు కొమ్మినేనిని వెంటనే విడుదల చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే- ఐజేయు జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి సురిగల బిక్షపతి,టీయూడబ్ల్యూజే143 జిల్లా ప్రధాన కార్యదర్శి జాల రమేష్, హింగె మాధవరావు,భాస్కర్, కన్నారపు శివశంకర్,గూడూరు కరుణాకర్,కిషోర్,కేమిడి ఉపేందర్, చౌదర్‌పల్లి ఉపేందర్,బండి శ్రీనివాస్‌రెడ్డి,రాణాప్రతాప్, గణేష్,జంపాల శ్రీనివాస్,మంగ శంక ర్,సుప్రీం,యూసుఫ్,వినయ్, ఎజాజొద్దీన్,ఉదయ్ కిరణ్, మోహన్,బాబా,వెంకన్న,రాజు, అశీష్,బీజేపీ నాయకులు దేవరాయ ఎల్లయ్య,పెద్దోజు జగదీష్ తదితరులు ఉన్నారు.